# కర్మయోగము - 4

**ఈ వారం మళ్ళీ మనము కర్మయోగం కోసం ప్రతి గంట కొన్ని సుందరమైన అభ్యాసాలు చేద్దాం -**

**3.00 నుండి 4.00** - బాప్‌దాదాను మీ ముందు ఉన్నట్లుగా చూడటము మరియు వరదానాలు తీసుకోవడము...
- భగవంతుడు మరియు తమ యొక్క శ్రేష్ఠ భాగ్యమును గుణగానము చెయ్యడము.
- పరంధామంలో శివబాబాను చూడటము మరియు స్వయంలో గుణాలు-శక్తులను నింపుకోవడము

**4.00 నుండి 5.00** - 5 స్వరూపాల లోతైన అభ్యాసము మరియు అనుభూతి...

**5.00 నుండి 6.00** - నేను ఫరిశ్తాను... తమ ఫరిశ్తా స్వరూపంతో ప్రకృతిలోని పంచ తత్వాలకు సకాశ్‌ను ఇవ్వడము...

**6.00 నుండి 8.00** - సర్వశక్తిమంతుడైన శివబాబా కిరణాల క్రింద...
- నేను ఈశ్వరీయ విద్యార్థిని... పరమ శిక్షకుడైన పరమాత్మ నాకు చదువు చెప్తున్నారు...
- **నషా** - ఈ చదువుతో నేను విశ్వ మహారాజుగా అవుతాను...

**8.00 నుండి 9.00** - నేను కల్ప వృక్షానికి మాస్టర్ బీజరూపుడిని, బీజరూపుడైన బాబాతో కంబైన్డుగా ఉన్నాను...
- సర్వ ధర్మ ఆత్మల రూపీ ఆకులకు స్నేహము మరియు శక్తుల సకాశ్‌ను ఇవ్వడము...

**9.00 నుండి 9.30** - అశరీరి స్థితి అభ్యాసము... నేను ఆత్మను జ్ఞాన స్వరూపుడిని...

**9.30 నుండి 10.00** - నేను ఆత్మను ప్రేమ స్వరూపుడిని... అందరినీ ప్రేమతో నిండిన దృష్టితో చూడటము...

**10.00 నుండి 10.30** - నేను సుఖము మరియు ఆనంద స్వరూపుడిని...

**10.30 నుండి 11.00** - నేను శాంతి స్వరూపుడిని... తమ అనాది స్వరూప స్మృతి...

**11.00 నుండి 11.30** - నేను పరమ పవిత్ర ఆత్మను... నా నుండి పవిత్రతా వైబ్రేషన్లు వెలువడుతున్నాయి...

**11.30 నుండి 12.00** - నేను శక్తి స్వరూపమును... అష్ట శక్తులు నా నలువైపుల విరాజమానమై ఉన్నాయి...

**12.00 నుండి 2.00** - బాబాతో విభిన్న సంబంధాలతో తోడు/సమీపతల అనుభూతి...

**2.00 నుండి 4.00** - మధువన నాలుగు ధామాల యాత్ర మరియు విశ్రాంతి...

**4.00 నుండి 5.00** - నేను ఈ దేహంలో అవతరించిన అవతారమును... విశ్వ కళ్యాణం కోసం అవతరించాను...

**5.00 నుండి 6.00** - నేను స్వదర్శన చక్రధారిని... తమ 5000 సంవత్సరాల యాత్రను చూసి ఆనందించడము...

**6.00 నుండి 8.00** - బాబాతో ఆత్మిక సంభాషణ... ఆత్మిక డ్రిల్... నేను మాస్టర్ జ్ఞాన సూర్యుడిని, జ్ఞాన సూర్యుడి కిరణాలు నాలో నిండుతున్నాయి... ఈ అభ్యాసంతో పాటు పూర్తి విశ్వానికి శక్తుల కిరణాలను ఇవ్వడము...

**8.00 నుండి 9.00** - బాప్‌దాదా యొక్క వేయి భుజాలు నా శిరస్సుపై నాకు ఛత్రఛాయలా ఉన్నాయి...

**9.00 నుండి 10.00** - చార్టు చెకింగ్... సాక్షి మరియు సమర్పణ భావమును అభ్యసించడము...

■ **కర్మయోగుల కొరకు** - ప్రియమైన కర్మయోగుల్లారా! మీరు యోగము మరియు ప్రయోగము యొక్క అలౌకిక మార్గంలో విజయవంతంగా ముందుకు సాగుతున్నారని ఆశించడమే కాక పూర్తిగా విశ్వసిస్తున్నాము. మా లెక్కలేనన్ని శుభకామనలు మీతో ఉన్నాయి... మీరు ఇలాగే మాయను పరాజితం చేస్తూ విజయ కేతనాన్ని ఎగుర వేస్తూ తమ సంపూర్ణతా గమ్యాన్ని ప్రాప్తి చేసుకోండి.